12.06_Thur-Tharanam 1-8.qxd 6/11/2024 9:00 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం జూన్ 12,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - శుక్ల పక్షంతిథి: షష్ఠి రా.7:12 వరకు వారం: బుధవారం (సౌమ్యవాసరే)నక్షత్రం: మఖ రా2.32 వరకుయోగం: హర్షణం సా6.11వరకు కరణం: కౌలువ ఉ.6.30 వరకువర్జ్యం:మ12.24 -2.06 దుర్ముహూర్తము:ఉ11.32- 12.25 అమృతకాలం:రా11.55 - 1.40రాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 241 వైఎస్ఆర్/కడప బుధవారం 12 జూన్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 241 YSR/KADAPA Wednesday, 12 June 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# తీరు మారని ముయిజ్జు: ఇటు భారత్‌లో పర్యటన.. అటు ఒప్పందాలపై దర్యాప్తు



దిల్లీ: జూన్ 11. (తరణం బ్యూరో)మహమ్మద్ ముయిజ్జు మాల్దీవులకు అధ్యక్షుడిగా ఎన్నికైన దగ్గరి నుంచి మనదేశంతో దౌత్యపరమైన సంబంధాల్లో ఒడుదొడుకులు నెలకొన్నాయి.ఈ క్రమంలోనే కేంద్రంలో కొత్త సర్కార్ ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం దిల్లీ వచ్చిన ఆయన మన నేతలతో కరచాలనాలు చేశారు. అభినందన సందేశాలు పంపారు. ఇక్కడ ఆయన పర్యటిస్తోన్న సమయంలో.. మాల్దీవుల పార్లమెంట్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమ గత ప్రభుత్వం భారత్ చేసుకున్న ఒప్పందాలను సమీక్షించే ఉద్దేశంతో తీసుకువచ్చారు. ఇది రెండు దేశాల సంబంధాలను మరింత దిగజార్చుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.హైడ్రోగ్రాఫిక్ సర్వే, ఉతురు థిలా ఫాల్హు డాక్‌యార్డ్ ప్రాజెక్ట్ నిర్మాణం, మానవతాసాయం - సహాయక చర్యల నిమిత్తం మాల్దీవుల సైన్యానికి ఇచ్చిన డార్నియర్ విమానం వంటి వాటి కోసం ఇరుదేశాల మధ్య గత ప్రభుత్వంలో కుదిరిన ఒప్పందాలను ఇప్పుడు పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. ఈ ఒప్పందాలు మాల్దీవుల సార్వభౌమత్వానికి ముప్పు కలిగిస్తాయని ఆరోపించడం గమనార్హం. మరోసారి విదేశాంగమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. జై శంకర్‌ను దీనిపై పాత్రికేయులు ప్రశ్నించారు. "ముయిజ్జుతో నేను సమావేశమయ్యాను. ఆయన ప్రధాని మోదీతో కూడా భేటీ అయ్యారు. విదేశాంగ విధానంలో చర్చల ద్వారా ఈ అంశాలపై ముందుకు వెళ్లాలనుకుంటున్నాను" అని చెప్పారు.ఇజ్రాయెల్ సైన్యం దూసుకొస్తే.. బందీలను కాల్చివేయండి: హమాస్ హెచ్చరిక!చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు.. అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటినుంచి భారత్‌తో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా భారత్‌లో కాకుండా.. తన తొలి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరిపారు. ఇంకోపక్క భారత్ బలగాలు మాల్దీవులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. వీటన్నింటి మధ్య.. భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోదీతో కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితం అవుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చూస్తుంటే.. ఆయన రెండు నాల్కల ధోరణి తేటతెల్లం అవుతోంది.




# జూన్ 18న వారణాసికి ప్రధాని మోదీ..రైతులతో సమావేశం



లఖ్‌నవూ: జూన్ 11 (తరణం బ్యూరో)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 18న ఉత్తరప్రదేశ్‌లోని తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి కి వెళ్లనున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.అక్కడ ఆయన 'కిసాన్ సమ్మేళన్' (రైతుల సదస్సు)లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపాయి. మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోదీ వారణాసికి వెళ్లడం ఇదే తొలిసారి.వారణాసిలోని రోహానియా లేదా సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల సదస్సునిర్వహించే అవకాశం ఉన్నట్లు స్థానిక భాజపా నేతలు తెలిపారు. వేదిక ఏర్పాటుకు స్థలం ఎంపిక జరుగుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వారణాసి పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల కోసం గులాబ్ బాగ్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారుల సమావేశం జరిగిందన్నారు.కాశీ ప్రాంతానికి భాజపా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న దిలీప్ పటేల్ మాట్లాడుతూ టెంపుల్ టౌన్‌లో ఒకరోజు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దశాశ్వమేధ ఘాట్‌లో గంగా హారతిలో పాల్గొంటారని తెలిపారు. అందుకు తగిన సన్నాహాలు ప్రారంభించామన్నారు. వారణాసిలో ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు సిద్ధం కావాలని భాజపాకార్యకర్తలను కోరామన్నారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ వరుసగా మూడోసారి వారణాసి స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస నేత అజయ్ రాయ్‌(ను 1.5 లక్షల ఓట్ల తేడాతో ఓడించారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆదివారం సాయంత్రం మోదీ మూడోసారి దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# జూన్ 24 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు



దిల్లీ: జూన్ 11. (తరణం బ్యూరో)కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది.అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు (జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.






# లెమన్ మార్కెట్ ప్రధాన రహదారి పై నీటితో అవస్థలు



నెల్లూరు జూన్ 11(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలో వర్షానికి పలు ప్రాంతాలు జల మయమయ్యాయి. లెమన్ మార్కెట్ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారడంతో వర్షపునీరు పేరుకుపోతోంది.లెమన్ మార్కెట్ ప్రధాన రహదారి రోడ్డు పక్కనే చిన్న పాటి వర్షాలకు చెరువును తలిపిస్తోంది. ఈ మధ్యన కురిసిన కొద్దిపాటి వర్షానికే పల్లపు ప్రాంతాలన్నీ జలమ య్యాయి. గూడూరు పట్టణ పరిధిలోని కోర్టు సెంటర్ , రాపూరు మార్గాల్లో రహదారిపై వర్షపు నీరు నిలుస్తోందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు ఇరువైపులా మట్టి ఉండటంతో వర్షపు నీరు నిలవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహనాచకులు కోరుతున్నారు.

# గల్లంతైన యువకుడు మహేంద్ర మృతదేహం లభ్యం..







నెల్లూరు జూన్ 11(తరణం బ్యూరో )విహారంలో విషాదం నెలకొంది..సరదాగా ఈతకు వెళ్ళిన ఐదుగురు యువకుల్లో ఓ యువకుడు గల్లంతయ్యాడు..దీంతో పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది,అటవీ శాఖ అధికారుల చొరవతో గజ ఈతగాళ్ళ సాయంతో ఎట్టకేలకు గల్లంతైన యువకుడి మృతదేహాన్ని వెలికి తీశారు. గల్లంతైన యువకుడు మహేంద్రగా గుర్తించారు.రాపూరు-చిట్వేల్ ఘాట్ రోడ్డులో ప్రాంతంలో ఉన్న సిద్దిలేశ్వర కోన నీటి గుండంలో నెల్లూరుకు చెందిన ఐదు మంది యువకులు ఈత కొట్టేందుకు దిగారు. నీటిలో మునుగుతున్న సమయంలో మహేంద్ర అనే యువకుడు నీటిలో గల్లంతయ్యాడు. మిగిలిన నలుగురు యువకులు భయాందోళనకు గురై రాపూరుకు చేరుకుని జరిగిన విషయాన్ని ఎస్ఐ మాల్యాద్రికి వివరించారు. వెంటనే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. ఆదివారం రాత్రి చీకటి పడడంతో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది. తిరిగి సోమవారం గజ ఈతగాళ్ళ సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మహేంద్ర మృతదేహాన్ని వెలికి తీశారు. మహేంద్ర మృతదేహాన్ని చూసి బందువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు రాపూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైదాపురం లో దొంగ పర్మిట్లతో తెల్లరాయి రవాణా...

## రెండు లారీలను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారి ఏ డి బాలాజీ నాయక్







నెల్లూరు జూన్ 11(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని లింగసముద్రం ప్రాంతం నుండి అక్రమంగా విలువైన తెల్లరాయిని తరలిస్తున్న రెండు లారీలను విజిలెన్స్ అధికారులు బాలాజీ నాయక్ తదితరులు సైదాపురం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద స్వాధీనం చేసుకున్నారు. తెల్లరాయి తరలింపుకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించిన అధికారులు ఆ లారీలను పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.ప్రసాద్ యాదవ్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం.. ఈ మేరకు అధికారులు కేసు నమోదు చేశారు.

# కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కి శుభాకాంక్షలు

## పోతుగుంట రమేష్ నాయుడు





రాజంపేట.జూన్.11 (తరణం ప్రతినిధి) బిజెపిలో సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన భూపతి రాజు శ్రీనివాస వర్మ కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం అని,ఎందుకంటే శ్రీనివాస వర్మ బిజెపిలో ఒక సామాన్య కార్యకర్తగా ఉన్నటువంటి వ్యక్తి ఏ బాధ్యత ఇచ్చిన క్రమశిక్షణతో పట్టుదలతో పని చేస్తున్న వ్యక్తి భావించి ఆయనకు పార్టీ టికెట్ ఇచ్చి ఎంపీగా గెలిచిన తర్వాత కేంద్ర సహాయ మంత్రిగా ఇవ్వడం ఇది ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బిజెపి కార్యకర్తలు అందరి కి దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణతో నిజాయితీతో నిబద్ధతతో పనిచేస్తే పార్టీ ఎప్పటికైనా ప్రతి ఒక్కరిని గుర్తిస్తుందని, గతంలో అనేక ఉదాహరణ మనం చూసాం ఇప్పుడు కూడా శ్రీనివాస్ వర్మకు దక్కిన గౌరవం ఇది కార్యకర్తలు అందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నాం రాబోవు రోజుల్లో కూడా రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు మరింత బలపడుటకు సహాయ సహకారాలు అందించుటకు వీరు పాత్ర ఎంతో ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి అభినందనలు పోతుగుంట రమేష్ నాయుడుఢిల్లీలోని వారి కార్యాలయంలో తెలంగాణ కరీంనగర్ నుండి ఎంపీగా గెలిచి కేంద్ర క్యాబినెట్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బండి సంజయ్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు వారి కార్యాలయంలో కలిసి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తకు ఎప్పుడు కూడా తగిన గుర్తింపు ఉంటుందని దానికి ఉదాహరణ బండి సంజయ్ కి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా అవకాశం కల్పించడం చాలా శుభ పరిణామంఅన్నారు. అలాగే ఆయన గతంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమన్వయంతో శాంతి భద్రతల విషయంలో తమ వంతు పాత్ర చక్కగా నిర్వర్తించాలని వారు తెలియజేశారు.

# నీట్ పరీక్షా ఫలితాలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

## ఎస్.ఎఫ్. ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ



రాజంపేట.జూన్.11(తరణం ప్రతినిధి ) నీట్ పరీక్ష ఫలితాలపై సెట్టింగ్ జడ్జిలతో సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా ఉపాధ్యక్షులురమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన విడుదలయ్యాయని,ఈ పరీక్ష ఫలితాలలో 67 మంది విద్యార్థులకి 720 కి720 మార్కుల వచ్చి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలకు గురిచేస్తుందన్నారు . జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాలు విడుదలయి హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుందని,దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసి నటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు . తక్షణమే నీట్ పరీక్షలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణ సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## ...కోన లక్ష్మణ విజ్ఞప్తి



(అనకాపల్లి రూరల్.జూన్ 11,తరణం ప్రతినిధి)ఈనెల 12న ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వంఏర్పాటు చేస్తున్నసందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని. కూటమి ప్రభుత్వానికి ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణవిజ్ఞప్తి చేశారు మంగళవారం మండలం లోని మూల పేట గ్రామం లో భవన నిర్మాణ కార్మికులు సమావేశం సంఘం గ్రామం అధ్యక్షులు సి హెచ్. అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా లక్ష్మణమాట్లాడుతూ 2013లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ పథకాలు అమలులో ఉన్నా యన్నారు.జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు.ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించి కార్మికుల ఆకలి చావులకు,అప్పులకు కారకుడయ్యారన్నారు.సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా రూ.16వందల కోట్లు తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారన్నారు.బోర్డులోని సభ్యులకు క్లెయిమ్లు చెల్లించ కుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారన్నారు.కార్మికుల పని ప్రదేశం లో ప్రమాదం,జరిగి ఆసుపత్రి పాలైనా చనిపోయిన, లేదా సహజ మరణం పొందిన పట్టించుకునే నాధు డు లేదన్నారు.అలాగే దేశ వ్యాప్తంగా ఒకే తర హాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.సమావేశం లో సంఘం గ్రామంఅధ్యక్షులు అప్పలరాజు కార్యదర్శి మారేడు పూడి సత్యనారాయణ,పల్ల నాగరాజు,తోట రాజు ఉప్పిలి ఆదినారాయణ,చిన్ని శ్రీను,శేషు,ఎమ్.రాము,తోట ఈశ్వరరావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ



సిద్ధవటం జూన్ 11(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ మరొక్కసారి మానవత్వం చాటుకుంది పుల్లంపేట మండలం సీతారాంపేట గ్రామానికి చెందిన బీమిశెట్టి బలరామయ్య 32 అనే వ్యక్తికి భయంకరమైన క్యాన్సర్ (లుకేమియా) సోకడంతో వారి కుటుంబం ఒక్కసారిగా కుదేలైంది వైద్యులు ఆ వ్యాధికి ఆరోగ్యశ్రీ వర్తించదు అతని వైద్యానికి ఇరవై లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుబ సభ్యులు దిక్కుతోచని స్దితిలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా వారు మానవత్వంతో స్పందించి దాతల సహకారంతో 60,500 రూపాయలు విరాళాలు సేకరించి బాధిత కుటుంబ సభ్యుని భార్య సునీత అకౌంటుకి ఫోన్ పే ద్వారా బలరామయ్య వైద్య ఖర్చుల నిమిత్తం జమచేయడం జరిగిందని మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి విరాళాలు అందచేసి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ ఇంకా ఎవరైనా దాతలు వుంటే మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబ సభ్యుల ఫోన్ ఫే మరియూ గూగుల్ ఫే 7095125123 9490949062 అనే నంబర్లకు తోచినంత విరాళాలు అందచేసి ఆపదలో వున్న కుటుంబాన్ని కాపాడాలని కోరారు.

# మన ఆచార సాంప్రదాయాలను పాటిద్దాం!

**... బి.వి రమణ**

(అనకాపల్లి.జూన్11,తరణం ప్రతినిధి)మన హిందూధర్మంలో ఆచార సాంప్రదాలు మన ఆరోగ్యాని ఎంతగానో ఉపయోగ పడతాయని,మన ఆచార సాంప్రదాయాలను పాటిద్దామని"సమరసతా సేవా ఫౌండేషన్"ఎలమంచిలి ఖండ సంయోజకులు బి వి రమణ అన్నారు.ఎమ్ జగర్నధపురం లో ఇంటింటా ధర్మప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవజాతి ఆవిర్భానుండి సనాతన ధర్మాన్ని పాటించటం జరుగుతుందని,మన జీవన విదానంలో మన ఆరోగ్య పరిరక్షణ కొరకు కొన్ని నిబందనలు,ఆచార సాప్రదాయాలు నియమించారు.ఇప్పుడు ఎవరో వచ్చి ఏదో మతమని మాయమాటలు చెప్పి నుదిటి న బొట్టు,వాకిట కల్లాపు,గుమ్మానికి పసుపు,పెరటిలో తులసి చెట్టు లాంటివి మనకు దూరం చేస్తున్నారు.వాటిని పాటించటం ద్వారా కొన్ని అనారోగ్య సమస్యలనుండి బయట పడవచ్చు అని మన సనాతన ధర్మం గురించి అందరూ తెలుసుకోవాలన్నారు.అనంతరం ఇంటింటికి స్టిక్కరును అతికించి,కరపత్రం అందించటం జరిగింది.ఈ కార్యక్రమములో యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు



కొల్లి అప్పారావు,మహిళా కో కన్వీనర్ బంటు రాము,భీముని,జోగినాయుడు,బంటు ఆనంద్,పీలా శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించే మహా యజ్ఞంలో భాగంగా విరివిగా సీడ్ బాల్స్ వేస్తున్నాం.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెట్టు అటవీ ప్రాంతం లో 20 వేల సీడ్ బాల్స్ వేశాం.**

**పచ్చధనం, పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.**

**మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి.**

మదనపల్లి జూన్ 11, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పచ్చదనం పెంపొందించే మహా యజ్ఞంలో భాగంగా అడవుల్లో చెట్లు సంఖ్య ను పెంచే దిశగా సీడ్ బాల్స్ వేస్తున్నామని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గం కురబల కోట మండలం తెట్టు గ్రామ పంచాయతీ పరిదిలో గల అటవీ ప్రాంతం లో మదనపల్లి జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ లయన్ కామకోటి ప్రసాదరావు సహకారంతో పాఠశాల విద్యార్థులు సిబ్బందితో పాటు లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి తో కలసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ దేశంలో జనాభా సంఖ్య పెరగడం పట్టణాలు విస్తరించడంతో అడవులు విస్తీర్ణం తగ్గడం, పరిశ్రమల రాకతో చెట్ల ను పిచ్చలవిడిగా నరికి వేయడం వలన పర్యా వరణ సమతుల్యత లోపించి అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతం లో వేయడం వలన కొత్త గా మొక్కలు చిగురించి పచ్చదనం మరింత విస్తరిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వేప, కానుగ, మద్ది, రాగి తో పాటు ఇతర విత్తనాలు కలిగిన 20 వేల సీడ్ బాల్స్ ను తెట్టు ప్రాంతం లో గల గుట్టలు నుండి హార్సిలి హిల్స్ క్రింది







భాగం వరకు వేయడం జరిగిందని వెల్లడించారు. అంతే కాకుండా ఇది వరకే మదనపల్లి మండలం లో రాష్ట్ర సరిహద్దు పంచాయతీ ల్లో 20వేల సీడ్ బాల్స్ ను వేయడం జరిగిందని చెప్పారు. ఇంకా 60 వేల సీడ్ బాల్స్ ను నియోజకవర్గం లో అవసరమైన ప్రదేశాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సహకారం అందించిన కామకోటి ప్రసాద రావు కి,జ్ఞానోదయ పాఠశాల సిబ్బంది కి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీడ్ బాల్స్ ను వేసే కార్యక్రమం లో తెట్టు అటవీ సమీపంలో గల గ్రామాల ప్రజలు భాగస్వాములై సంపూర్ణ సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో ఇద్దరు మృతి

ఒంటిమిట్ట జూన్ 11 తరణం విలేఖరి ఫ్రిడ్జ్ కు విద్యుత్ షాక్ రావడంతో ఇద్దరు మృతి చెందిన ఘటన ఒంటిమిట్ట మండలం ఇబ్రహీంపేట ఎస్సీ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపేటకు చెందిన కోనేటి గంగమ్మ (63) తమ ఇంటిలోని ఫ్రిడ్జ్ ను తెరవడానికి ప్రయత్నించింది. ఫ్రిజ్ వద్ద ఆమెకు విద్యుత్ షాక్ తగిలినది. గంగమ్మకు విద్యుత్ షాక్ కొట్టడంతో గట్టిగా అరిచినది. అంతలో పొలాలలోనికి వెళ్లి ఇంటికి వస్తున్న పేరూరు కొండయ్య గంగమ్మ అరుపులను విని ఆమె ఇంటిలోనికి వెళ్లారు. ఆయన ఆమెను కాపాడే ప్రయత్నం చేశారు. అంతలో పేరూరు కొండయ్యకు కూడా విద్యుత్ షాక్ తగిలినది. అంతలో గ్రామస్తులు హుటాకుట్టిన వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఇంటిలో జరిగిన ఘటనను పరిశీలించగా కోనేటి గంగమ్మ అక్కడికక్కడే మరణించారు. పేరూరు కొండయ్యను కాపాడేందుకు 108 వాహనమునకు సమాచారం అందించారు. పేరూరు కొండైన ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో







గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ముందుగా సమాచారం అందించిన విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించినదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# అక్రమ అడ్మిషన్లుచేసిన కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేయండి

కడప, చిన్న చౌక్, జూన్-11-(తరణం విలేఖరి)-జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల పునఃప్రారంభం కాకమునుపే అక్రమఅడ్మిషన్లు చేశారని, ఆయా పాఠశాలలను ఆకస్మిక తనిఖీచేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం (పిడియస్ యు) జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మంగళవారం డీఈఓ అనురాధను ఆమె చాంబర్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో కడపనగరం,బద్వేల్,ప్రొద్దుటూరు, పులివెందుల,మైదుకూరు నియోజవర్గ ప్రాంతాల్లోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పెద్ద,పెద్ద హోర్డింగ్స్ వేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసంచేస్తూ ఇప్పటికే 70శాతం అక్రమఅడ్మిషన్లు నిర్వహించారని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి రాఘవ రెడ్డి ఆదేశించినప్పటికి కడప, ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈవోలు రాజగోపాల్ రెడ్డి,కృష్ణప్పలు ఎందుకు స్పందించడంలేదని అసలు వాళ్లు విధులు నిర్వహిస్తున్నారు లేదో తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా స్పందించి కార్పొరేట్ యాజమాన్యాలను కట్టడిచేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వినతిపత్రంలో





పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పిడియస్ యు నాయకుడు స్వరూప్ తేజ, పిడిఎస్ యు నగరనాయకులు రాజు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెడ్ క్రాస్,బ్రాండిక్స్ సంస్థల ఆధ్వర్యలో 19వ రక్తదాన శిబిరం

**290 మంది వరకూ రక్తదానం చేసిన దాతలు**





(అనకాపల్లి.జూన్11,తరణం ప్రతినిధి(బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) వారి అచ్చుతాపురం బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 19వ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.యువత, మహిళలు ఉత్సాహంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు.దాదాపు 30 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసేందుకు ఆసక్తి చూపడం విశేషం. వారిలో ఎంపిక చేసిన 14 మంది ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకూ నిర్వహించిన 19 శిబిరాల ద్వారా 290 మందికి పైగా దాతలు రక్తదానం చేసారని,వారందరికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తానని అన్నారు.ఈ శిబిరాల్లో మహిళలు కూడా ముందుకొచ్చి రక్తదానం చేయడం ఆదర్శనీయమని అన్నారు.నేడు వైద్య సేవలకు గాను రక్త నిల్వల కొరత ఉన్న దృష్ట్యా ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మూడు నెలల తర్వాత రక్తాన్ని రెండవసారి ఇవ్వొచ్చని చెప్పారు.రక్తదానం ప్రాణ దానంతో సమానమని, అన్ని దానాల్లో కంటే మిన్న అయిన రక్తదానం స్వచ్ఛందంగా చేయడం అందరి బాధ్యత అని దొరస్వామి అన్నారు.ఈ శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించి దాతలనుంచి రక్తం సేకరించడంతో పాటు రక్తదానం ఆవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,బ్రాండిక్స్ ఇండియా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

**అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.**





మదనపల్లి జూన్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. మంగళవారం స్థానిక సొసైటీ కాలనీ లో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో 13 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి వారికి దృష్టి పరీక్షలు పూర్తి చేసిన అనంతరం వైద్యులు సలహాలు సూచనలు చెప్పి, మందులను అందించి వారిని వారి ఇండ్లకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయిన్స్ క్లబ్ ధ్యేయం అందత్వ నివారణ అని అన్నారు. ఇందులో భాగంగానే నిరంతరం దృష్టిలోపాలు ఉన్న వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తూ, వారి కుటుంబాలకు కంటి వెలుగులు అందిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమం మున్ముందు ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కావున కంటిలో శుక్లము ఉన్నవారు లయిన్స్ క్లబ్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని దృష్టి సమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్, పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, లయన్ డాక్టర్ నివేదిత మరియు ఆసుపత్రి సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



రాజంపేట.జూన్.11 (తరణం ప్రతినిధి)నేడు 12 వ తేదీ గన్నవరం మేధ ఐటీ పార్క్ లో జరగనున్న నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంగళవారం రాజంపేట నుండి తెలుగు దేశం నాయకులు తరలి వెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సంబావు వెంకట రమణ, డాక్టర్ నవీన్, సంజీవ రావు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, దర్మి శెట్టిరమణ, సంభావు వినయ్ కుమార్, కృష్ణ చైతన్య, సూర్య చైతన్య, ప్రేమ్ కుమార్, వినోద్ కుమార్, చంద్ర, రాజా.నాసిర్, శివ తదితరులు తరలి వెళ్ళారు.

# రక్తదానంచేసిన ఖున్ కా రిష్టా ఛైర్మెన్ తారిఖ్ అలి



కడప , చిన్న చౌక్, జూన్ -11-(తరణం విలేఖరి)-కడపనగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో మెరుగైన చికిత్సనిమిత్తం రక్తం అత్యవసరమనే సమాచారం మంగళవారం ఖున్ కా రీష్టా ఛైర్మెన్ యం.తారిఖ్ అలికి అందించగా, తారిఖ్ ఆలి సానుకూలంగా స్పందించి కడపలోని బృహదా రక్తనిధి వద్దకు స్వచ్ఛందంగా వచ్చి( బి పాజిటివ్ )రక్తదానంచేసి ఉదారతని చాటుకున్నారు.అత్యవసర సమయాల్లో స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసిన రక్తదాత తారిఖ్ అలికి,ఖున్ కా రిష్ట సంస్థకు చంద్రన్న కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఖూన్ కా రీష్ట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తారిఖ్ అలీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల్లో 19,212 రక్తదానాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.సమాజంలోని అర్హులైన ప్రతిఒక్కరు అత్యవసర సమయాల్లో రక్తదానంచేసిన బాధితులను ఆదుకోవాలని,ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపాలని కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బృహద బ్లడ్ బ్యాంక్ టెక్నీషయన్ శ్యామ్,సౌజన్య,బీబీ జాన్,పేషంట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనం కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి - ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి.

### -ఏఐటీయూసీ కడపజిల్లా ప్రధానకార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి.

కడప, చిన్న చౌక్, జూన్ -11-(తరణం విలేఖరి)- ప్రభుత్వపాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మధ్యాహ్న భోజనపథకం వర్కర్స్ ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీసులో ఏడి కరిముల్లాకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ఏఐటీయూసీ కడపజిల్లా ప్రధానకార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ.మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత 22 సంవత్సరాలనుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారని వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపులేదని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచలేదని అన్నారు.. చాలీచాలని మెస్చార్జిలతో ఏజెన్సీలను నడపలేకపోతున్నారని, కొత్త ప్రభుత్వం అయినా సమస్యలు పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి మెస్ ఛార్జీలు 20. రూ.లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీసవేతనం 10,000 రూపాయలకు పెంచాలని, సబ్సిడీకింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని, వంటసామాగ్రిని ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని వారు కోరారు. కార్మికులకు ఎటువంటి భద్రతలేని కారణంగా వారికి ఈఎస్ఐ, పీఎఫ్



సౌకర్యాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా, జిల్లాకార్యదర్శి సులోచనమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మేరీ, జిల్లా నాయకులు శంకరన్న, వెంకట లక్ష్మమ్మ, ఉమాదేవి, సుబ్బారెడ్డి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి లో షాజహాన్ భాష గెలుపుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్.

### కక్ష సాధింపు చర్యలకు దిగిన ప్రభుత్వానికి ఓటర్లు గుణపాఠం నేర్పారు. రాజంపేట పరిధిలో విలువల కలిగిన నిజాయితీ పరుడు ఒడిపోవటం బాధాకరం.

మదనపల్లి జూన్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా విజయం సాధించిన షాజహాన్ భాష కు మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక పుంగనూరు రోడ్డు నందుగల ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలకు దిగిన వైకాపా ప్రభుత్వానికి ఓటర్లు గుణపాఠం నేర్పారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కక్ష సాధింపుల్లో తాను బాధితుడే నన్నారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలో విలువల కలిగిన నిజాయితీపరుడైన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఒడి పోవడం బాధాకర మన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలనకు కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీ వేదికగా విమర్శలు చేస్తే పూల మాలలుగా స్వపక్షం తీసుకుని తప్పులను సరిదిద్దుకొని ప్రజలకు మంచి చేసే విధంగా పనిచేశాయని, అయితే గత ప్రభుత్వం ప్రశ్నించిన



వారిపై కక్ష సాధింపులకు దిగి దనార్జనే ద్వేయంగా ముందుకు సాగారని విమర్శించారు. మదనపల్లె నియోజకవర్గంలో లే ఔట్స్ కు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగించారని, ఈ విషయాన్ని తాను ప్రశ్నించినందుకు తన లేఔట్ ని రద్దుచేసి, తన మెడికల్ షాపును సీజ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులకు సహకరించిన నాయకుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు చెబుతూ కూటమి ప్రభుత్వం అవినీతి పాలన అంతానికి చర్యలు చేపట్టాలని కోరారు. నియోజక వర్గంలో భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

# జూలై నెలలో హార్స్ లీ హిల్స్ నందు రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు.

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు




మదనపల్లి జూన్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూలై 24,25,26 తేదీలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు హార్స్ లీ హిల్స్ నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బ రాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక మదనపల్లి ఎస్ టి యు భవన్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 500 మంది మున్సిపల్ వర్కర్స్ ప్రతినిధులు ఈ వైజ్ఞానిక శిక్షణా తరగతులకు హాజరౌతారన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి, భవిష్యత్ ఉద్యమాలకు వేదిక అవుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు బోధించడానికి కార్మిక వర్గంలో నిష్ణాతులైన అధ్యాపకులు హాజరౌతారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వ్రి సురేష్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు ముబారక్, మస్తాన్, మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, పృధ్వీరాజ్, వాసు, లోకేష్, నాగరాజు, ఓబులేష్, శంకర ప్రసాద్, ఉమారాణి, భాగ్యమ్మ, నరసింహులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కూడలి కి, ఇందిరా గాంధీ విగ్రహానికి నూతన శోభ.

### గజమాల వేసి నివాళులు. మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ రెడ్డి సాహెబ్.

మదనపల్లి జూన్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం బెంగళూరు బస్టాండ్ లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి మరియు ఇందిరమ్మ కూడలికి పెయింటింగ్స్ వేయించిన తర్వాత మంగళవారం గజమాల వేసి కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకులు ఎస్ రెడ్డి సాహెబ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీజేపీ దూకుడుకి కళ్లెం వేసి భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడారన్నారు. ఇలాగే రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతిక్షణం పోరాడుతూ ప్రజలతోనే ఉ ంటామని తెలియ జేశారు. నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు కి, పవన్ కళ్యాణ్ కి మరియు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డా ఎస్ కె బాషా, రాష్ట్ర మహిళా ఉ పాధ్యక్షురాలు మీనాకుమారి, పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్, పట్టణ మహిళా



అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, రూరల్ మండల మైనారిటీ అధ్యక్షులు అల్లా బక్షు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాసీం వల్లి, అర్షద్ లు పాల్గొన్నారు.

# కేంద్రం,రాష్ట్రంలో ఎన్ డి ఏ విజయం సాధించినప్రభుత్వానికి శుభాకాంక్షలు

### ఎ ఇ బి ఫ్ రాష్ట్ర సమన్వయ కర్త. ధర్మాల వ్యాసశర్మ.



కడప జూన్ 11 (తరణం విలేకరి) కేంద్రం రాష్ట్రంలో విజయం సాధించినచిన ఎన్ డి ఏ ప్రభుత్వానికి శుభాకాంక్షలు. తెలిపిన ఏ ఈ బి ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త ధర్మాల వ్యాస శర్మ,32మంది త్యాగాలతో వచ్చిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని కేంద్ర, రాష్ట్ర పృభుత్వాలు ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకుని ప్లాంట్ ని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విధంగా, మరియు సొంత గనులు కేటాయించే కార్యక్రమం చేపట్టి ప్రత్యేక్ష,పరోక్షంగా లక్షలాది మంది ప్రజలను,కార్మికులను రక్షించాలని,లేదా సెయిల్ లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని కలపాలని,ఈ కార్యక్రమనికి పార్టీలు పక్కన పెట్టి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని పరిరక్షణకు ప్రతి పార్టీ ప్రతినిధులు కృషి చెయ్యాలని,గతంలో కూడా అనేక ,రాష్ట్ర, కేంద్ర మంత్రులని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని,త్వరలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నాయకులను,అధికారులని కలిసి తనవంతు ప్రయత్నం చేస్తానని వ్యాసశర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు

# నటనపై ఆసక్తి, ప్రతిభ ఉన్నవారికి చక్కని వేదిక ఎలిగెంట్ ఎంటర్ టైన్మెంట్.

### ఈ నెల 15 నుండి నటినటుల ఎంపిక ప్రారంభం. వ్యవస్థాపకులు డాక్టర్ యాష్మన్ వెల్లడి.

మదనపల్లె జూన్ 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నటనపై ఆసక్తి, ఉన్నవారు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి చక్కని వేదిక ఎలిగెంట్ ఎంటర్ టైన్మెంట్ అని వ్యవస్థాపకులు డాక్టర్ యాష్మన్ పేర్కొన్నారు. మంగళవారం సొసైటీ కాలనీలోని ఎలిగెంట్ ఎంటరటైన్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ నుండి మొత్తం 25 ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయని, ప్రస్తుతం చంద్రప్పన్ (రామసముద్ర వాసి) అనే వెండి తెర సినిమా చిత్రీకరణకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే పాటల ను పూర్తి చేయడం జరిగిందని, ఇక సినిమాను పూర్తి చేయాల్సి ఉందన్నారు. చంద్రప్పన్ సినిమా మదనపల్లి నియోజకవర్గ పరిసరాలలో చోటుచేసుకున్న యదార్థ ఘటనలను ఆధారంగా తెరకెక్కిస్తున్నామన్నారు.రూ.3 నుండి 4 కోట్ల అంచనా తో ఈ సినిమాను నిర్మిస్తున్నామన్నారు. ఈ సినిమాకు స్టోరీ,స్క్రీన్ ప్లే,డైలాగ్స్,డైరెక్షన్,సాంగ్స్ తానే రాయడం జరిగిందని పేర్కొన్నారు. సంగీతం మహావీర్,డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ కర్ణ ప్యారాసిని వ్యవహరిస్తారన్నారు. ఇందుకోసం హీరో, హీరోయిన్లతోపాటు ఇతర నటుల ఎంపిక కోసం జూన్ 15 నుండి 25 వరకు అడిషన్స్ సొసైటీ కాలనీ తమ




కార్యాలయం నందు ఆడిషన్స్ జరుగు తాయన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెలక్షన్లు ఉంటాయన్నారు.సినిమాకు మొత్తం 370 మంది నటుల అవసరం ఉందన్నారు. చిత్ర పరిశ్రమలో ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి కీర్తి ప్రతిష్టలను పెంచడమే తన సంకల్పమన్నారు.నటనపై ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

12.06_Thur-Tharanam 1-8.qxd 6/11/2024 9:00 PM Page 5



# ఆచార్య 'దార్ల'ఆలోచనలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

శేరిలింగంపల్లి, జున్ 11 (తరణం ప్రతినిధి):హెచ్ సియు తెలుగు శాఖకు అధ్యక్షులుగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హెచ్ సియు లోని బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ విద్యార్థి సంఘం తరపున ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సేవలను కొనియాడి ఆయనను సత్కరించారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన బిఎస్ఎఫ్ అధ్యక్షులు అంజి ఎర్రోళ్ల మాట్లాడుతూ..తన మూడేళ్ల కాలంలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చేసిన సేవలు విద్యార్థుల మేలు కోరే విధంగాను, విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొనేవిధంగాను ఉన్నాయని పేర్కొన్నారు. ఎంఏ విద్యార్థులకు ముఖ్యంగా పరిశోధనకు సంబంధించిన కోర్సును నూతన జాతీయ విద్యావిధానం -2020 కంటే ముందే ప్రారంభించి స్నాతకోత్తర స్థాయిలోనే పరిశోధన వైపు అడుగులు వేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆచార్య దార్ల ముందుచూపు ఆదర్శనీయ మని బిఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు దివాకర్, త్రివేణి వ్యాఖ్యానించారు. తనకు జరిగిన సత్కారానికి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలుపుతూ హెచ్ సియు లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడానికి ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ప్రెసిడెంట్ అంజి ఎర్రోళ్ల. వైస్ ప్రెసిడెంట్ దివాకర్, త్రివేణి. ఈ కార్యక్రమంలో బిఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి విమల, స్పోక్స్ పర్సన్ ప్రసన్న,



జాయింట్ సెక్రటరీ పావని, మల్లేష్, అనిల్, అతుల్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ అజయ్, సందీప్. కోశాధికారులు నవీన్, పవన్, విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేపడుతాం

## ఎంసిపిఐ(యు) కార్యదర్శి..మైదం శెట్టి రమేష్

శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పరచాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శేరిలింగంపల్లి మండల కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు వాగ్దానాలను గమనించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని ఇవ్వడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను గమనించిన కాంగ్రెస్ ప్రజలకు ఉచిత హామీలను ఇస్తూ ఆరు గ్యారంటీలను అమలు పరుస్తామని వాగ్దానాలు చేసిందని అన్నారు. ఇప్పటికీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వసతులు లేకపోవడం మహిళలకు ఇబ్బందికరంగా ఉందని అన్నారు. గ్యాస్ పై ఐదు వందలు సబ్సిడీ నేరుగా ప్రజలకు అందుతలేదని, మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందల అమలు కాలేదని ఆర్ గ్యారెంటీలు ప్రజలకు ఇంకా నోచుకోలేవని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా, వైద్య వ్యవస్థలు వ్యాపారంలో అగ్రభాగాన ఉన్నాయని అన్నారు. నిరు ద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, రైతులకు రుణమాఫీ వ్యవసాయ కార్మికులకు ఉపాధి అలాంటి అనేక సమస్యలు రాష్ట్రంలో కోకోలలుగా ఉన్నాయని



ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ మహా నగరానికి వలస వచ్చిన ప్రజానీకానికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను వెంటనే అమల్లోకి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించని ఎడల ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు)నాయకులు అంగడి పుష్ప, పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, ఆకుల రమేష్, ఎన్ నాగభూషణం, జి శివాని, ఎండి సుల్తానా బేగం, ఎండి రజియా బేగం, జి.లలిత, బి.పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పిస్తా హౌస్ శాఖను ప్రారంభించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్





శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల డైమండ్ హిల్స్ కాలనీ లోని ప్రిస్టోన్ ప్రైమ్ మాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిస్తా హౌస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు మొహ్మద్ మాఖసూద్ అలీ, మొహ్మద్ అబ్దుల్ మజీద్, మొహ్మద్ ముద్దసిర్ అలీ, మొహ్మద్ ముబషీర్ అలీ, మొహ్మద్ ముషరాఫ్ అలీ, మొహ్మద్ జీషాన్ అలీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దీపక్, అబ్దుల్ కరీం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లపై దాడులు ఆపాలి మంత్రికి వినతిపత్రం అందజేసిన..రాష్ట్ర కార్యదర్శి రమేష్

శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లపై దాడులు ఆపాలని తెలంగాణ ఐక్య పట్టణ, గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి వైద్య సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఐక్య పట్టణ, గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి వైద్య సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రమేష్ మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల కుటుంబాలు దాదాపు 45 వేల జనాభా ఉన్నామని తెలిపారు. డిఎంహెచ్ఎల సహకారంతో రైడింగ్ చేయడానికి వస్తున్నామని ఎంబిబిఎస్ వైద్యులు బెదిరిస్తూ మాపై కేసులు పెట్టి తీవ్రఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా అతి తక్కువ ఫీజుతో గ్రామీణ, పట్టణ పేద ప్రజలకు వైద్యం చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర సేవలో తామే ముందుండి వైద్యం అందిస్తున్నామని వివరించారు. ఆర్ఎంపీ, పిఎంపీ డాక్టర్లకు శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ల జారీ చేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శిక్షణ, ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి జీఓ కూడా తెచ్చారని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి



పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోక పోవడం వల్ల ఇంతకాలం ఆలస్యం జరిగిందని వివారించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలని, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రమేష్ మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కారదిశగ చెర్యలు మున్సిపల్ సమావేశం లో చేర్మెన్ సత్యం



ఖానాపూర్ జూన్ 11(తరణం బ్యూరో ) సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ రాజుర సత్యం అన్నారు మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన ఖానాపూర్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం మంగళ వారం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో జరుగుతున్న జరగబోయే అభివృద్ధి పనుల పైన వార్డులలో ఉన్న పలు పెండింగ్ ఇతర సమస్యలపైన మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కారింగుల సంకీర్తన సుమన్ జన్నరపు విజయలక్ష్మి శంకర్ నాయిని స్రవంతి సంతోష్ పరిమి లత సురేష్,అఫ్రీన్ అమనుల్లా ఖాన్ కిషోర్ నాయక్ అబ్దుల్ ఖలీల్ కుర్మా శ్రీనివాస్ పౌజియ షబ్బీర్ పాష కో ఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ మాలన్ బేగం,మున్సిపల్ కమిషనర్ మనోహర్ మున్సిపల్ ఎ ఇ తిరుపతి మున్సిపల్ మేనేజర్ సురేందర్ మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్, మున్సిపాలిటీ అధికారులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో సమసిన లో వోల్టేజ్ సమస్య



ఖానాపూర్ జూన్ 11(తరణం బ్యూరో ) ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్ కాలనీలో తరచుగా వోల్టేజ్ విద్యుత్ సమస్య వల్ల కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీవాసుల కోరిక మేరకు విద్యుత్ అధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయించినట్లు మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో వోల్టేజ్ విద్యుత్ సమస్య వల్ల బోరు మోటర్లు ఇతర ఎలక్ట్రికల్ వంట ఇతర వస్తువులు పనిచేయడం లేదని కాలనీవాసుల పిర్యాదు మేరకు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించామని అన్నారు పట్టణ ప్రజల కోసం సమస్యను చెప్పగానే సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ని కాలనీ వాసులు కొనియాడారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జె కె నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కుని మర్యాద పూర్వకంగా కలిసిన..కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ లోని పలు సమస్యలు, అంశాలు గురించి వారి దృష్టికి తీసుకెళ్లి, చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి నిధుల కోసం టీ.జీ ఎఫ్ ఎస్ అధ్యక్షున్ని కలసిన జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



నిర్మల్ జూన్ 11(తరణంతెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్,మాజీ ఎంపీసిరిసిల్ల రాజయ్య ని మర్యాద పూర్వకంగా కలసి ఆయనను శాలువాతో సత్కరించిన నిర్మల్ జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి గ్రామా,మండలలకు జిల్లా పరిషత్ లకు నిదులను విడుదల చేసి ఆదుకోవాలని కోరగా ఆయన స్పందించి త్వరలోనే నిధులను విడుదల చేస్తామని తెలియజేసినట్లు తెలిపారు

## అదునిక పద్ధతులతో సాగు చేయాలి వీడియో కాన్ఫరెన్స్లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






నిర్మల్ జూన్ 11(తరణం బ్యూరో )ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులందరూ సంప్రదాయ పంటలు సాగుచేయాలనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో సాంప్రదాయ పంటల సాగు పై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులతో సాంప్రదాయ పంటలను సాగు చేసి లాభలు పొందాలని సూచించారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రియ ఎరువుల వాడకం వలన అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చునని తెలిపారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడకం వలన భూసారం తగ్గి భవిష్యత్తు తరాలు నష్టపోతాయని తెలిపారు. రసాయన ఎరువులతో దిగుబడులు వచ్చినప్పటికీ, మార్కెట్లో ఆ పంటలకు డిమాండ్ ఉండదని, నాణ్యత కూడా తక్కువగా ఉంటుందన్నారు. సేంద్రియ ఎరువులతో పండిన పంటలకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని, రైతులంతా ఆధునిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి కొత్త రకపు పంటలను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. అంతకుముందు పద్మశ్రీ అవార్డు గ్రహిత చింతల వేంకట రెడ్డి, రైతులందరికీ వ్యవసాయంపై, సాంప్రదాయ పంటలకు ఉపయోగించవలసిన నూతన పద్ధతులు, తదితర అంశాల పై అవగాహన కల్పించారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ, రసాయన ఎరువులు వాడకం క్రమంగా తగ్గించి, రైతులు సహజ ఎరువుల వైపునకు మల్లాలని సూచించారు. వ్యవసాయ అధికారులు సాంప్రదాయ పంటల సాగు, దిగుబడులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం రైతువేదికలలో ప్రత్తి, సోయా, మొక్కజొన్న ఇతర పప్పు దినుసుల పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమాలలో మహిళా రైతులు పాల్గొనేలా ప్రోత్సాహించాలని సూచించారు. రైతులు గోవింద్ రెడ్డి, భీంరావు, నారాయణ రెడ్డి సాంప్రదాయ పంటల సాగుపై వారి అభిప్రాయాలు తెలియజేసారు.అనంతరం గ్రామ పల్లె ప్రకృతి వనం, నర్సరీని కలెక్టర్ సందర్శించి పెంచుతున్న మొక్కల రకాలు, సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిషన్ భగీరథ సర్వేకు కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి సర్వే ను పకడ్బందీగా చేపట్టి, ఇంటి యజమానుల నుంచి మిషన్ భగీరథ నీటికి సంబంధించిన వివరాలను సంబంధిత అన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలనీ సూచించారు. ఆ తర్వాత డంపింగ్ యార్డ్ ను సందర్శించి ప్రతి ఇంటినుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్మి కంపోస్టు ఎరువుల తయారు పరిశీలించి సిబ్బందికి ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీదేవి, రైతులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామిల్, కలప డిపోలకు ఆన్లైన్ పర్మిట్ పరేషాన్ పాత పద్ధతిలో కొనసాగాలి, జిల్లా అధ్యక్షులు శాంతి పటేల్

నిర్మల్ జూన్ 11(తరణం బ్యూరో ) నూతన గృహాలకు దర్వాజా కిటికీలు, ఇతరత్రా ఫర్నిచర్ కర్ర పనులకు నిర్మల్ జిల్లా కలప డిపోల ఆన్లైన్ పర్మిట్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాత పద్ధతిలోనే కొన సాగించాలని నిర్మల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శాంతిపటేల్ అన్నారు ఆయా సామిల్,కలప డిపోల యజమానులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు గతంలో పర్మిషన్లు పర్మిట్ మాన్యువల్ సిస్టంలో ఆయా రేంజ్ ఆఫీసర్ల వద్ద నుండి అనుమతులు లభించేవని అన్నారు అయితే ఇటీవల ఆన్లైన్ పర్మిషన్ల వల్ల పరేషాన్ లో పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పరంగా అడవిలో కలపకు తీవ్రమైన చట్టాలను(ఆంక్షలు )పెట్టి కట్టు దిట్టం చేసి అంతంత మాత్రం గానే జరిగే కలప విక్రయాలు పూర్తిగా ఈ ఆన్లైన్ పర్మిషన్ల వల్ల అంతరించిపోయి నష్టాలు కలుగు తున్నాయని అన్నారు అమ్మ కాలు లేక వచ్చిన గిరాకీలో ఒకటి రెండు రకాల బెండ్లకు కుడా ఆన్లైన్ అనుమతి అయితే ఇక మా అమ్మకాలు ఉన్నవి కాస్త పోయి కుటుంబాలు కురుకపోయాయని సభ్యులు కల్వకుంట్ల నారాయణ సత్తనపల్లి సురేందర్ అన్నారు ఆన్లైన్ పర్మిషన్ నిర్మల్ జిల్లాలోని మారుమూల మండల గ్రామాల్లో గల కలప డిపోలకు సిగ్నల్ లేక రాక అనేక ఇబ్బదులు కల్గడం ఆయా ప్రాంతాలకు పంపే వాహనాలు అప్పటి వరకు ఆగక తిరిగి దాని నంబర్ చెంజి లాంటి సమస్యలు కలిగి నష్టం కల్గుతుంది అని ఆరోపించారు



వచ్చిన వాహనాలకు వేటింగ్ చార్జీలు చెల్లెస్తే వచ్చిన లాభం కాకుండా అసలుకే నష్టం కలుగుతుందని సాగర్,ఖదీర్, రవితేజ తదితరులు ఆరోపించారు ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తమ ఇబ్బందులను గుర్తిరిగి పాత పద్ధతిలోనే పరమటిచ్చి ఆదుకోవాలని సామిల్ కలప డిపో అసోసియేషన్ అధ్యక్షులు శాంతి పటేల్ పలువురు సభ్యులు కోరుతున్నారు ఈ మేరకు తమ ఇబ్బందుల వినతిపత్రం సంబంధిత అటవీ శాఖ అధికారులకు అందచేసినట్లు తెలిపారు

# హోటల్లో భోజనం తిన్నారా అంతే ఆసుపత్రికి వెళ్లాల్సిందే జాగ్రత్త

### జోనల్ కమీషనర్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన..చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి






శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొన్ని హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీల లో నిల్వ ఉంచిన పదార్థాలు, మాంసాహారాలు దుర్వాసన వెదజల్లుతున్న వాటి గురించి పట్టించుకునే నాథుడులేరు, ప్రభుత్వాలు పట్టించు కోవడంలేదు అని ఓ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వాపోయారు. ఈ సందర్భంగా చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, మదాపూర్, కొండాపూర్ గచ్చిబౌలి, నానక్ రాంగూడ, నల్లగండ్ల తదితర ప్రాంతాలలో ఉన్న కొన్ని హోటళ్ల, బార్, రెస్టారెంట్లు, బేకరిలలో ఫ్రిడ్జిలలో, ఐస్ బాక్సులలో నిల్వ ఉంచిన మాంసాహారాలను, తిను బండారాలను అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతంలో నిల్వ ఉండడం వలన దుర్వాసన వస్తున్నా



పలుమార్లు వాడిన వంట నూనెలను మళ్ళీ మళ్ళీ వాడడం వలన అవి తిన్న వ్యక్తులు ఆనారోగ్యానికి గురవు చున్నారు. రోడ్లపై, తోపుడు బండ్లపై, చిన్న చిన్న వాహనాలపై హోటళ్లను ఏర్పాటుచేసి రోడ్లపై వెళ్లే వాహనాలు, దుమ్ము, కాలుష్యం వెదజల్లడం వలన ఆ హోటళ్ల లో తిన్నావారు ఆనారోగ్యానికి గురు వుచున్నారు. ఫుట్ పాత్లపై వ్యాపారులు నిర్వహించడం వలన పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉ న్నాయి. హోటళ్ల లో పనిచేసే వ్యక్తులు నుంచి, శుభ్రత లేకుండా వంటకాలు చేయుచున్నారు. వంటచేసే వ్యక్తులు ఆరోగ్యంగా ఉండేలా వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధి ఉన్నవారిని హోటళ్ల లో ఉంచారాదు. శేరిలింగంపల్లి జోనల పరిధిలో ఉన్న హోటళ్ల, రెస్టారెంట్స్, బేకరీలపై ఏ ఎమ్ హెచ్ ఓ, ఫుడ్ ఇన్స్ పెక్టర్లు ఎలాంటి తనిఖీలు చేపట్టినట్టు ఇంత వరకు ఎక్కడ కనిపించలేదు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఉన్న హోటళ్ల, రెస్టారెంట్స్, బేకరీలు, పుట్పాత్లపై నిర్వహిస్తున్నా హోటల్స్, పాస్ఫుడ్ సెంటర్ల లో వేంటనే డాక్టర్స్ (ఫుడ్ ఇన్సస్పెక్టర్స్) తో తనిఖీలు చేపట్టి అపరిశుభ్రంగా ఉన్న హోటళ్ల, రెస్టారెంట్స్, బేకరీలు ల పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజల ఆరోగ్యాలను కాపాడి న్యాయం చేయాలని ప్రజల తరపున మథర్ సేవ సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అందేలా కిషోర్ కుమార్ యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, జూన్ 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుక అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవడం విశేషం, అందేలా బ్రదర్స్ కుమార్ యాదవ్, కిరణ్ యాదవ్, కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకోవడం యువజన సంఘం సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు ఆఫీస్ బేరర్స్ అందరు పాల్గొని ఈ జన్మ దిన వేడుకను వీక్షించారు. కిషోర్ కుమార్ యాదవ్. మాతృశ్రీ లలితమ్మ నూరేళ్లు చల్లగా హాయిగా బ్రతకాలని తన పుత్ర రత్నాన్ని ఆశీర్వదించారు. వర్షాకాలపు చల్లని వాతావరణంలో యువజన సంఘ సభ్యులు అభిమానులు మిత్రమండలి కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా ఆనంద వాతావరణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జాతిగినాయి. యువకులు అంతా హ్యాపీ బర్త్డే అంటూ కేరింతలు కొడుతూ కూల్ డ్రింక్స్ సేవిస్తూ డాన్సులు, పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బ్రదర్స్ యూత్ అసోసియేషన్ బ్రహ్మ విష్ణు మహేశ్వర లాగా ఉన్న కుమార్ కిరణ్ కిషోర్ ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుక స్వర్గసీమను తలపించే వాతావరణంలో జరిగింది ఆనందంతో కేరింతలు కొడుతూ యూత్ మొత్తం పండుగ జరుపుకున్నారు. ఈ జన్మదినం వేడుకల్లో మాతృశ్రీ లలితమ్మ ఆశీస్సులతో కుమార యాదవ్, శీను, మనోజ్, కిరణ్ యాదవ్, కిషోర్ యాదవ్, యువజన సంఘం



కార్యవర్గం సభ్యులు, గఫుర్, రవి యాదవ్, మిత్ర బృందం, జావిద్, విజయ్, శ్రీను, యాదయ్య, మధు యాదవ్, పవన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. 7 వేల మంది పోలీసులతో బందోబస్తు

అమరావతి: జూన్ 11. (తరణం బ్యూరో)రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టబోతున్న తెదేపా అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.కేసరపల్లిలోని ఐటీటవర్ వద్ద బుధవారం ఉదయం 11.27 గంటలకు సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానితో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తుండటంతో దాదాపు ఏడు వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడ నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టనున్నారు. పాస్లు ఉన్న వారి వాహనాలనే సభా ప్రాంగణం వైపు వెళ్లేందుకు అనుమతిస్తామని పోలీసులు చెబుతున్నారు.నగరంలో వీఐపీలు బసచేసే హోటల్స్ వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామని ఎన్టీఆర్ జిల్లా సీపీ పీహెచ్డీ రామకృష్ణ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం, భాజపా, జనసేన నాయకులు..



కార్యకర్తలు విజయవాడ చేరుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

12.06_Thur-Tharanam 1-8.qxd 6/11/2024 9:00 PM Page 7



# ట్రాంజెండర్ల హక్కులు అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం

## కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్.బాబా ఫక్రుద్దీన్






కడప, జూన్ 11(తరణం ప్రతినిధి )2024 జూన్ 11వ తేదీన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్.బాబా ఫక్రుద్దీన్ న్యాయ సేవా సదన్, కడప నందు "ట్రాంజెండర్ల హక్కులు, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూలింగమార్పిడి వ్యక్తి అంటే పుట్టినప్పుడు ఆ వ్యక్తికి కేటాయించిన లింగంతో అతని లింగం సరిపోలని వ్యక్తి.లింగమార్పిడి వ్యక్తులు అంటే విభిన్న రూపాన్ని, వ్యక్తిగత లక్షణాలు మరియు ప్రవర్తనను కలిగి ఉంటారు. ఇతర లింగాల నుండి భిన్నంగా ఉండటం వలన, లింగమార్పిడి వ్యక్తులు సామాజిక అణచివేతకు గురవుతారు, ఎందుకంటే సమాజం వారి లింగ గుర్తింపును అంగీకరిస్తుంది మరియు వారు వారిపై విధించిన శారీరక హింసకు గురవుతారు అని అన్నారు. విద్య లేకపోవడం, నిరుద్యోగం, ఇల్లు లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరత, నిరాశ, మద్యం దుర్వినియోగం మరియు వారి జీవితాంతం వివక్ష వంటి వాటి నుండి వారు బాధపడుతున్న ప్రధాన సమస్యలు. వారి హక్కులను పరిరక్షించడానికి మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి, భారత రాజ్యాంగం వారికి వారి స్వంత హక్కులను అందించింది మరియు సుప్రీంకోర్టు వారికి "థర్డ్ జెండర్" గా గుర్తించబడే హక్కును ఇచ్చింది మరియు వారికి కొన్ని సంక్షేమ చర్యలను అందించింది అని అన్నారు.భారతదేశంలో, లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 లింగమార్పిడి వ్యక్తుల హక్కులను పరిరక్షిస్తుంది మరియు వారి సంక్షేమం కోసం అందిస్తుంది,వారసత్వపు హక్కు, సెక్షన్ 6, 7, 18, 354, ఉచిత న్యాయ సహాయము, గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, వన్ స్టాప్ సెంటర్ విధులు, పారా లీగల్ వాలంటీర్ల విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆర్ వి కృష్ణ కిషోర్, అడిషనల్ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కడప ఎస్ రవిబాబు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కడప ఆర్ సుభాష్ యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిసిఆర్బి కడప సయ్యద్ హాసన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, దిశా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రిన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ట్రాంజెండర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారిక, ఎన్జీవోలు మరియు ట్రాన్స్ జెండర్స్ లు పాల్గొన్నారు.

# గ్రామదేవత గాలివీటమ్మకు పట్టు వస్త్రాలు ఉత్సవ పరికరాలు అందించిన గాలివీటి సోదరులు



అన్నమయ్య జూన్ 11 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనిగాలివీడు మండలంలో వెలసిన గ్రామదేవత గాలివీటమ్మకు గాలివీటి కుటుంబ సభ్యులు మంగళవారం అంగరంగ వైభవం గా పట్టు వస్త్రాలు చీర సరే , ఉత్సవ గొడుగులు , పులి వాహనము , పల్లకి బహుకరించారు. రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం గాలివీడు గ్రామంలో వెలసిన గాలివీటమ్మ కు వారి వారసులు గాలివీటి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం తీరే సారే ఇవ్వడం ఆనవాయితీగా జరుగుతున్నది. అందులో భాగంగా గాలివీటమ్మకు ఊరేగింపుగా పులి వాహనము ఉత్సవ గొడుగులు , పల్లకి చీర సారే బహుకరించిన వీరబల్లి గాలివీటి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో గాలివీటి కుటుంబ సభ్యులు గాలివీటి కుటుంబ అభిమానులు వీరబల్లి మండలానికి చెందిన ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి రాష్ట ప్రధాన కార్యదర్శి బత్యాల





పుల్లంపేట.జూన్. 11. తరణం విలేఖరి రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని బోటుమీదపల్లి ఎస్టీ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.బోటుమీదపల్లి ఎస్టీ కాలనీ గ్రామ ప్రజలందరూ ఈ సమస్యను గత పది సంవత్సరాల నుండి వచ్చిన ప్రతి ఒక్క అధికారికి, రాజకీయ నాయకులకి చెప్తున్నామని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఎన్నికల సమయంలో వస్తారని తర్వాత మా గ్రామం వైపు కన్నెత్తి కూడా ఏ నాయకుడు చూడరని కానీ మీ మీద మాకు నమ్మకం ఉందని రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 110 ఎస్టీ కాలనీలను అతి సుందరంగా అన్ని సౌకర్యాలతో మీరే తీర్చిదిద్దారని మేము తెలుసుకున్నామని, అలాగే మా ఎస్టీ కాలనీకి కూడా ముందుగా ఒక బోర్ వేయించి తాగునీటి వసతిని కల్పించాలని, ఇక్కడ నుండి బోటుమీదపల్లి గ్రామంలోకి సరైన రోడ్డు మార్గం కూడా లేదని ఆ సమస్యను కూడా మీరే తీర్చాలని వారి వారి సమస్యను బత్యాల కు వెలబుచ్చుకున్నారు.దీనికి ఆయన స్పందించి మీ సమస్యలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని ఎన్నికలు అయిపోయిన వెంటనే ముందుగా నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.మంగళవారం ఆ గ్రామానికి విచ్చేసి గ్రామస్తులతో మాట్లాడి బోర్ ఎక్కడ వేస్తే వాటర్ వస్తుంది అని పరిశీలించి ఒక పాయింట్ని పెట్టారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ మీరు నా దృష్టికి తీసుకువచ్చిన త్రాగునీటి సమస్యను పరిష్కరించే దానికి ఒక బోర్ పాయింట్ ను కూడా పెట్టామని దగ్గర్లోనే బోర్ వేయిస్తానని మీకు ఉన్న త్రాగునీటి సమస్య లేకుండా తీరుస్తానని గట్టి హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నేతలు టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటసుబ్బయ్య యాదవ్, కేతు సుబ్బరామిరెడ్డి, రజినీకాంత్ రెడ్డి, బోటుమీదపల్లి మనోహర్ రెడ్డి, జగదీష్, వెంకట్ రెడ్డి, సుబ్బరాయుడు, గోవిందయ్య, రవి, సుబ్రమణ్యం, మహేష్ నాయుడు ఇంకా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్నా నదిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం



సిద్ధవటం జూన్11(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీ దిగువపేట ఆకుల వీధి పెన్నా నదిలో గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు ఇటీవలే పెన్నా నదికి వరద నీరు రావడంతో వరద నీటికి ఎగువ ప్రాంతం నుండి వచ్చి ఉ ఒటుందని స్థానికులు తెలియజేశారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# బాబును చూడాలని కాన్వాయ్ వెంట మహిళ పరుగులు.. విజయవాడలో ఆసక్తికర ఘటన



విజయవాడ: జూన్ 11. (తరణం బ్యూరో)తనని చూసేందుకు కాన్వాయ్ వెంట పరుగులు పెట్టిన ఓ మహిళను చూసి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు.. కారు ఆపి ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది.న్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆమెను కారులో నుంచి చూసిన చంద్రబాబు వెంటనే కాన్వాయ్ ఆపి దగ్గరకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని.. తమరిని చూసేందుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు. కష్టం ఫలించి.. మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్.. ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా.. చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫొటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా.. ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

# నందిమండలం నందు మలేరియా మాసోత్సవాలు

## -డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి




పెండ్లిమర్రి జూన్ 11 (తరణం విలేకరి) మలేరియా మాసోత్సవము జూన్ 1 నుండి జూన్ 30 వరకు సందర్భంగా నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిమండలం సచివాలయం -1 నందు మలేరియా మాసోత్సవాలుజూన్ 1 నుండి జూన్ 30 వరకు నిర్వహిస్తున్నామని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి మరియు గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళి అవగహనా కల్పించారు . ఈ కార్యక్రమంలో దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చి కెన్ గున్యా , మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు సుబ్రము చేసుకోవాలని తెలిపారు ఏ ఎన్ ఎమ్ లు,,ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే,, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, నీటి డ్రమ్ములు, బానలు , కుండలు, మొదలగు అన్ని శుభ్రం చేసుకోమని ఆరబెట్టుకోవాలని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోవాలని , డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి నీరు నిలువ ఉన్న చోట దోమ లార్వా నియంత్ర ణ కు అబేట్ పిచికారీ చేయాలని సిబ్బందికి తెలిపారు. వర్షాలు మొదలైనవి కనుక సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని . దోమలు ప్రభల కుండా తగు జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో రామ ప్రతాప్ ఏం పి హెచ్ ఇ ఓ, మార్గరేట్ పి హెచ్ ఎన్, రవీంద్రనాథ్, వెంకటసుబ్బమ్మ సూపర్ వైజర్స్ సీ హెచ్ ఓ లు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు

12.06_Thur-Tharanam 1-8.qxd 6/11/2024 9:00 PM Page 8



# లోక్‌సభ ఎన్నికల్లో విజయం.. రాజ్యసభలో 10 స్థానాలు ఖాళీ

దిల్లీ: జూన్ 11 (తరణం బ్యూరో)ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పలువురు రాజ్యసభ ఎంపీలు పోటీ చేసి విజయం సాధించడంతో.. ఆ సభలో 10 స్థానాలు ఖాళీ అయ్యాయి.రాజ్యసభ సెక్రటేరియట్ ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన నేపథ్యంలో జూన్ 4 నుంచి వారి రాజ్యసభ ) సభ్యత్వం నిలిచిపోయినట్లు తెలిపింది. అస్సాం, బిహార్, మహారాష్ట్రల నుంచి రెండు చొప్పున, హరియాణా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర నుంచి ఒక్కో స్థానం ఖాళీ అయినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది.కామాఖ్య ప్రసాద్ తాసా, సర్బానంద సోనోవాల్ (అస్సాం), మీసా భారతి, వివేక్ కుమార్ (బిహార్), ఉదయన్‌రాజే భోంస్లే, పీయూష్ గోయల్ (మహారాష్ట్ర), దీపేందర్ సింగ్ హుడా (హరియాణా), కేసీ వేణుగోపాల్ (రాజస్థాన్), బిప్లబ్ కుమార్ దేబ్ (త్రిపుర), జ్యోతిరాదిత్య సింధియా (మధ్యప్రదేశ్)లు ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా లోక్‌సభ ఎన్నికల్లో ఆయా స్థానాల నుంచి గెలుపొందారు. రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో.. ఈ ఖాళీల భర్తీకి ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించనుంది.కీలక శాఖలు భాజపాకే.. 12 మందికి యథాతథంప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు 71 మంత్రులతో కేంద్రంలో కొత్త సర్కారు కొలువుదీరిన విషయం తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకు సోమవారం శాఖల కేటాయింపు జరిగింది. రాజ్యసభ



ఎంపీగా ఉంటూ పోటీ చేసి గెలిచిన పీయూష్ గోయల్‌కు వాణిజ్యం, పరిశ్రమలు, సర్బానంద సోనోవాల్‌కు నౌకాశ్రయాలు, నౌకాయానం, జలరవాణా, జ్యోతిరాదిత్య సింధియాకు కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, టెలికాం శాఖలు దక్కాయి.




# సిపిఐ (ఎం.ఎల్) ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మలక్కకు జోహార్లు!

**-సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్**

హైదరాబాద్ జూన్ 11 (తరణం ప్రతినిధి) ప్రముఖ ప్రతిఘటనోద్యమ, విప్లవోద్యమ నాయకురాలు, కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మల (86) మంగళవారం ఉదయం 9 గంటలకు హైదరాబాదు లో మరణించారు అని పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ మన్నవహరిప్రసాద్ తెలియజేశారు.ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు అని ఆమె కుమార్తె ఇంటి వద్ద ఉంటూ వైద్య చికిత్సను పొందుతున్నారు అని అన్నారు. ఆమె పార్థివ దేహం సింగరేణి కాలనీలో కుమార్తె ఇంటి వద్ద ఉన్నది. ఆమె అంత్యక్రియలు 13వ తేదీ గురువారం ఉదయం జరుగుతాయి అని అన్నారు.ఆరు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో సిపిఐ( ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి గారి నాయకత్వంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పనిచేశారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఆమె ప్రముఖ పాత్ర వహించారు. కడదాకా పీడిత ప్రజల ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. సుదీర్ఘకాలం అజ్ఞాతవాసంలో గడిపారు. అతివాద మితవాదాలకి వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటం చేశారు .విప్లవోద్యమంలో ఆమె వివిధ బాధ్యతలు వహించారు. ఆమె పైన ఈ ప్రభుత్వం అనేక కుట్ర కేసులు బనాయించింది. సాధారణ కార్యకర్త నుండి కేంద్ర కమిటీ సభ్యురాలు వరకు విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో గిరిజనుల మధ్య పనిచేశారు. దున్నే వానికే భూమి కొరకు పనిచేశారు. సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపారు. విప్లవఉద్యమంలో కొంతకాలం జైలు జీవితం గడిపారు. కామ్రేడ్ రాధక్క మృతికి సిపిఐ( ఎమ్.ఎల్)



రెడ్ స్టార్ కేంద్ర కమిటీ వినమ్రంగా జోహార్లు తెలియజేస్తున్నది! వర్ధిల్లాలి విప్లవకారుల ఐక్యత !జోహార్ కామ్రేడ్ రాధక్క! అని జోహార్లు అర్పించారు.




# ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి.. గవర్నర్‌ను కోరిన కూటమి నేతలు



విజయవాడ: జూన్ 11. (తరణం బ్యూరో) ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కూటమి నేతలు కలిశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేశారు.తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిశారు. విజయవాడలో మంగళవారం ఎన్డీయే శాసన సభాపక్ష సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కూటమి శాసనసభాపక్ష నేతగా తెదేపా అధినేత చంద్రబాబును వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి నేతలు గవర్నర్‌ను కలిసి కోరారు

# విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో కేసీఆర్‌కు నోటీసులు

**: జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి**

హైదరాబాద్: జూన్ 11. (తరణం బ్యూరో) తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. యాదాద్రి విద్యుత్కేంద్రం నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలుకు గత ప్రభుత్వం అనుసరించిన విధానంపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.ఈ అంశంలో కేసీఆర్, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. వివరణ ఇచ్చేందుకు కేసీఆర్ జులై 30 వరకు సమయం అడిగారని చెప్పారు. జూన్ 15 లోపు వివరణ ఇవ్వాలని కేసీఆర్‌కు తెలిపినట్లు వెల్లడించారు












OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.